


# రాంజీ గోండు స్ఫూర్తితో ముందుకు వెళ్దాం

ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 10 ఏప్రిల్ 2026 | ■ 08 పేజీలు



- హోటళ్లు, రెస్టారెంట్లలో కుళ్లిన భోజనంపై ఘుమఘుమలాడే రసాయనాలు
- నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు
- రోజుల పాటు ఫ్రిజ్లో మాంసం నిల్వలు
- వినియోగించిన నూనె మళ్లీ మళ్లీ వాడకం
- అనారోగ్యం బారిన పడుతున్న జనం
- ఆదిలాబాద్ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులతో బయటపడ్డ బాగోతం..

# బిర్యానీ మాటున బీమారి..!



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

బతకటానికి తిండి తింటాం మనం. కానీ, తింటే బతకలేమని తెలుస్తోంది నేడు. ఇందుగలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. బ్రాండెడ్లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహారాన్ని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. సరదాగా, వీకెండ్లో కుటుంబీకులు, స్నేహితులతో బిర్యానీ తిందామని రెస్టారెంట్, హెూటల్కు వెళ్లామనుకునే వారు ఒక్క క్షణం ఆలోచించండి. పైన పటారం.. లోన లోటారం అన్న చందంగా మారింది. జిల్లాలోని పలు హోటళ్లు, స్వీటాపుల పరిస్థితి. ఇందుకు అధికారులు తాజా తనిఖీల్లో బయటపడిన కల్తీకారక ఆహారపదార్థాలే నిదర్శనం, మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు, అదాలతో అలంకరణ, గార్డెన్, రెస్టారెంట్కు వెళితే ఆకర్షించేలా వెయిటర్ డ్రెస్ కోడ్ చూసి చాలా బాగుందనుకునే వారికి అక్కడి కిచెనన్ను చూస్తే విస్తుపోవాల్సిందే. ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించాల్సిన ఫుడ్సేఫ్టీ అధికారులు నామ్కే వాస్తే జరిమానాకే పరిమితమవుతూ 'మామూలు'గా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

7



## ఎన్ఎంఆర్ కార్మికులకు పనికి తగ్గ వేతనం ఇవ్వాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- కార్మికుల వేతనాల పెంపుపై వేజెస్ కమిటీ సమావేశం
- మూడేళ్ల కాలానికి వరుసగా 15,10,5 శాతం వేతనాల పెంపు
- కార్మికుల శ్రమను గౌరవించాల్సిన బాధ్యత సంబంధితత శాఖ అధికారులదేనని స్పష్టం చేసిన కలెక్టర్

జిల్లాలో పనిచేస్తున్న నామినల్ మస్టర్ రోల్ కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని తన ఛాంబర్లో గురువారం ఎన్ఎంఆర్ వేజెస్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా దినసరి కార్మికుల చేతనాల పెంపు గురించి చర్చించారు. 2026 - 27 సంవత్సరానికి 5 శాతం వేతనాలు పెంచారు.



## ఏసీబీ వలలో ఫారెస్టు అధికారులు

రూ.15 వేలు లంచం డిమాండ్ రెడ్హ్యాండెడ్గా పట్టుబడిన అధికారులు

బోథ్ మండలంలో ఘటన

## సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులు వేగవంతం చేయాలి


- అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



3

## పోలీసు అవతారమెత్తిన

# సైబర్ కిలాడీలు




- చికెన్ సెంటర్ నిర్వాహకుడికి రూ. 50 వేల టోకరా
- ఏఎస్ఐగా పరిచయం చేసుకుని నమ్మించిన దుండగుడు
- కానిస్టేబుల్ కూతురికి యాక్సిడెంట్ అయ్యిందంటూ మాయమాటలు
- స్టేషన్కు వెళ్లి ఆరా తీయగా విషయం వెలుగులోకి

సైబర్ నేరగాళ్లు రోజురోజుకూ సరికొత్త వేషాల్లో రెచ్చిపోతున్నారు. సామాన్యులను బురిడీ కొట్టించేందుకు ఏకంగా ఖాకీ చొక్కా పేరును వాడుకుంటున్నారు. కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో ఏఎస్ఐ పేరుతో ఓ ఘరానా మోసం వెలుగుచూసింది. అత్యవసరమని నమ్మించి ఓ చికెన్ సెంటర్ నిర్వాహకుడి నుంచి సైబర్ నేరగాళ్లు ఏకంగా రూ. 50 వేలు దోచుకున్నారు.





## ఎన్ఎంఆర్ కార్మికులకు
# పనికి తగ్గ వేతనం అందించాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- కార్మికుల వేతనాల పెంపుపై వేజెస్ కమిటీ సమావేశంలో కలెక్టర్ కీలక నిర్ణయాలు..
- మూడేళ్ల కాలానికి వరుసగా 15%, 10%, 5% మేర వేతనాల పెంపు..
- కార్మికుల శ్రమను గౌరవించాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేసిన కలెక్టర్

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో పనిచేస్తున్న నామినల్ మస్టర్ రోల్ (ఎన్ఎంఆర్) కార్మికులకు శ్రమకు తగ్గ వేతనం అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని తన ఛాంబర్ లో, గురువారం, ఎన్ఎంఆర్ వేజెస్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా దినసరి కార్మికుల చేతనాల పెంపు గురించి చర్చించారు. 2024 - 25 సంవత్సరానికి గాను 15 శాతం, 2025 - 26 సంవత్సరానికి 10 శాతం, 2026 - 27 సంవత్సరానికి 5 శాతం వేతనాలు పెంచారు. కార్మికుల శ్రమకు తగిన వేతనం ఇవ్వడం ద్వారా వారిని గౌరవించినవారిమౌతామని ఈ సందర్భంగా కలెక్టర్ వారికి సూచించారు. కార్మికులకు సంబంధిత వేతనములు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్మిక శాఖ అధికారి రాజలింగు, సిపిఓ జీవరత్నం, డిఆర్డిఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈవో శంకర్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ శంకర్, బిసి సంక్షేమ అధికారి శ్రీనివాస్, ఆర్ అండ్ బి సు భాష్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**జన్నారం, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండల కేంద్రంలోని అంగడిబజార్ సమీపంలో గురువారం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు ఎండలు మండుతున్న దృశ్య ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే అన్నారు ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ బయటకు రావాలని అన్నారు కార్యక్రమంలో పొనకల్ సర్పంచ్ మాట్లాడుతూ చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్రధాన కూడల్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆమె అన్నారు కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ పంచాయతీ కార్యదర్శి రాహుల్ ఉప సర్పంచ్ అప్పల జలపతి వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు అనంతరం 29 గ్రామపంచాయతీల సర్పంచ్లతో సమావేశం ఏర్పాటు చేసి ఎండలు మండిపోతున్న వేళ గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని సర్పంచ్లకు దిశా నిర్దేశం చేశారు.

# అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చే సోమవారం నుంచి, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమం నిర్వహణపై, సీఎస్ రామకృష్ణారావు, రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి, అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల బారిన పడి ప్రజలెందరో ప్రాణాలు కోల్పోతున్నారని, అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాలను తగ్గించవలసిన అవసరం ఉందన్నారు. డిజిపి శివధర్ రెడ్డి మాట్లాడుతూ, అధికారులు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి, రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల, అధికారులతో కలిసి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 వ తేది నుంచి నిర్వహించే అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. 13వ తేదీన గ్రామీణ స్థాయిలో, గ్రామ సభలు నిర్వహించి, రోడ్డు భద్రతా



నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో తరచు ప్రమాదాలు జరిగే ప్రదేశాలు ఏమైనా ఉంటే గుర్తించి, ప్రమాద రహితంగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. వారం రోజులపాటు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కలిగేలా విద్యార్థులచే ర్యాలీలు, మండల స్థాయి కార్యక్రమాలు, వాహన చోదకులకు కంటి పరీక్షలు, తదితర కార్యక్రమాలు నిర్వహించాలని వివరించారు. అన్ని కార్యక్రమాలలో ప్రజలను, ప్రజా ప్రతినిధులను పెద్ద ఎత్తున భాగ్యస్వామ్యం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, అరైవ్ అలైవ్ వీక్ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియమాలపై ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సిపిఓ జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, డిఇఓ భోజన్న, డిఎంహెచ్వో రాజేందర్, జెడ్పీ సీఈవో శంకర్, డిసిఎస్ఓ రాజేందర్, డిపిఆర్ఓ విష్ణు వర్ధన్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### అక్కపెల్లిగూడ పాఠశాల
## అభివృద్ధికి రూ.20 లక్షలు
### ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని అక్క పెల్లిగూడ పాఠశాల అభివృద్ధికి రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బొజ్జుపటేల్ అన్నారు. గురువారం పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే మౌలిక వసతులపై ప్రధానోపాధ్యాయుడు జాజాల శ్రీనివాస్‌తో చర్చించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదనపు గదులు, మౌలిక వసతులు ఇతర సౌకర్యాల కోసం ఈ నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### విద్యారంగ అభివృద్ధి
## ప్రధాన లక్ష్యం
### ఖానాపూర్ మ్మెల్యే బొజ్జు పటేల్

**జన్నారం, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని కిష్టాపూర్ కస్తూరిబా పాఠశాలను ఎమ్మెల్యే బొజ్జుపటేల్ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలోని వసతులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు పాల్గొన్నారు.



# రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలి

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీల్లో రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు అన్నారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలం నుంచి ప్రజాపాల ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర డీజీపీ శిధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి గురువారం వీసీ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, ఎస్పీలు, రవాణా, వైద్య, విద్య, రహదారులు భవనాలు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్‌శాఖల అధికారులతో రవాణా భద్రత, అరైవ్- అలైవ్ కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ, ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి 18 వరకు అరైవ్- అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు అన్నారు. అన్ని పంచాయతీలు, మున్సిపాలిటీల్లో రహదారి భద్రతపై గ్రామసభలు నిర్వహించాలన్నారు. రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని చెప్పారు. రహదారి ప్రమాదాల వల్ల జరిగే నస్టాలపై గ్రామ సభలలో చర్చించాలని తెలిపారు. ఈ నెల 14వ తేదీన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజలు, వాహనదారులతో రహదారి భద్రత ప్రతిజ్ఞ నిర్వహించాలని చెప్పారు. లారీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రతి కార్యాలయంలో ఉద్యోగులు, అధికారులకు రహదారి భద్రత సూత్రాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పని సరిగా ధరించాలని తెలిపారు. ప్రతి నెలా జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి ప్రమాదాలు నియంత్రించే విధంగా చర్యలు చేపట్టాలని చెప్పారు. ప్రతీ ప్రయాణికుడు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకునేలా




చర్యలు తీసుకోవా లని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన వీసీ హాల్ నుంచి కలెక్టర్ కెహరిత, అదనపు కలెక్టర్ డేవిడ్, పోలీసు, రవాణా విద్య, వైద్య వైద్యం, రహదారుల భవనాల శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రభుత్వం చేపట్టిన అరైవ్- అలైవ్ కార్యక్రమాన్ని జిల్లాలో ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా చేపడుతామని చెప్పారు. ప్రతీ రోజు జిల్లాలో నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్
# పనులు వేగవంతం చేయాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో డిసిపి ఎ. భాస్కర్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్ లతో కలిసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఎల్.పి.జి. సరఫరాలో ఏర్పడిన అంతరాయాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు, పైప్‌లైన్ సహజ వాయువు వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, అనుమతుల ప్రక్రియను సరళీకరించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ పనులకు సంబంధించిన అనుమతులను 24 గంటలలో మంజూరు చేసే విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని, ఆలస్యం అయితే 'డీమ్డ్ పర్మిషన్ గా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు సంబంధించిన రెంటల్/లీజ్ ఛార్జీలను తాత్కాలికంగా మాఫీ చేయడం జరిగిందని, పనుల వేగవంతానికి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలకు 24 గంటల పని సమయం, శబ్ద కాలుష్యం నిబంధనలను పాటించేలా అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పి.ఎన్.జి., ఎల్.పి.జి. మధ్య సమన్వయాన్ని పౌరసరఫరాల శాఖ సమర్థవంతంగా నిర్వహించాలని, అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని, ప్రజలకు నిరంతర ఇంధన సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# తమ్ముడి జ్ఞాపకార్థం సోదరుడి 'అక్షర' వితరణ



- విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాల పంపిణీ
- అకాల మరణం చెందిన ప్రణయ్ రాజ్
- రెండో వర్థంతి సందర్భంగా సామాజిక సేవ..
- తాళ్లపేట పాఠశాల పిల్లలకు విద్యా సామగ్రి అందజేత
- రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన కుటుంబ సభ్యులు

**దండేపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం):**
రోడ్డు ప్రమాదంలో ఒక కుటుంబానికి కలిగిన తీరని లోటును సామాజిక సేవగా మలచి, విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేలా దండేపల్లి మండలంలో ఒక ఉదాత్తమైన కార్యక్రమం నిర్వహించారు. తాళ్లపేట గ్రామానికి చెందిన జిల్లపెల్లి ప్రణయ్ రాజ్ రెండేళ్ల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. ఆయన రెండో వర్ధంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రణయ్ రాజ్ కుటుంబ సభ్యులు ఉచితంగా నోట్ పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణయ్ రాజ్ సోదరుడు వినయ్ మాట్లాడుతూ.. తన సోదరుడి మరణం తమ కుటుంబంలో నింపిన శూన్యం వర్ణనాతీతమని, ఆబాధ ఏ ఇతర కుటుంబానికి కలగకూడదని ఆకాంక్షించారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. చిన్నప్పటి నుంచే పిల్లలు తమ తల్లిదండ్రులకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించి, క్షేమంగా ఇంటికి రావాలని గుర్తు చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ మాట్లాడుతూ.. ఒక యువకుడి జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం అభినందనీయమని, ఇది ఇతర యువతకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు గ్రామ యూత్ సభ్యులు కన్నెపల్లి అంజి, గణేష్, రాజ్‌కుమార్ మరియు ప్రణయ్ రాజ్ మిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యార్థులకు
# నాణ్యమైన బోధన అందించాలి

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశం**
**సీతారాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**
**మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి**
**పాఠశాల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి**
**వేసవి దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యంపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని సూచన**

**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాల పరిసరాలు, మూత్రశాలలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. పాఠశాలలో ఏమైనా మరమ్మతులు ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, వేసవి అయినందున ఆరోగ్యం దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

**లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి సాయికిరణ్**

**లక్షెట్టిపేట, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రతీ విద్యార్థి చిన్నతనం నుంచే ఒక లక్ష్యం ఎంచుకుని ఆలక్ష్యం సాధించేందుకు పట్టుదల క్రమశిక్షణతో చదవాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి కాసమల సాయికిరణ్ అన్నారు. గురువారం లక్షెట్టిపేట పట్టణంలోని మహాత్మ జ్యోతిభా పాఠశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించగలుగుతామన్నారు. కేవలం ర్యాంకుల కోసం మాత్రమే చదవడం కాదని మనం చదివే చదువు జీవితంలో స్థిరపడేందుకు ఉపయోగపడాలన్నారు. చదువులో ప్రతీ ఒక్కరూ పోటీతత్వం పె ట్టుకోవాలని మనకంటే ఎక్కువ మార్కులు సాధించిన వాళ్లను దృష్టిలో పె ట్టుకుని అంతకంటే ఎక్కువ మార్కులు సాధించాలన్న పట్టుదల ఉండాలని అప్పుడే మనం ముందుకు సాగుతామన్నారు. ముఖ్యంగా మొబైల్స్ వాడకం తగ్గించుకోవాలని మన దృష్టి మొత్తం చదువుపైనే ఉండేలా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంజేపి ప్రిన్సిపల్ మంగ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షురాలు పద్మ, ప్రధానకార్యదర్శి సత్యం, సీనియర్ న్యాయవా దులు కారుకూరి సురేందర్, రాజేశ్వర్‌రావు, గాండ్ల సత్యనారాయణ, శ్రీధర్, రాజేశ్వర్, మౌనికతోపాటు న్యాయవాదులు ఉపాద్యాయులు, విధ్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమరవీరుడు మార్సుకోల రంజీ గోండు
# పోరాటం చిరస్మరణీయం

- ఘనంగా 166వ వర్ధంతి వేడుకలు
- తానిమడుగులో నివాళులర్పించిన ఆదివాసీ బిడ్డలు
- జల, జంగిల్, జమీన్ కోసం ప్రాణాలర్పించిన 'రంజీ'
- నాటి వీరగాథను స్మరించుకున్న రాజ్ గోండు సేవా సమితి

**దండేపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం):**
భారత స్వాతంత్ర్య సంగ్రామంలో ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించి, మాతృభూమి విముక్తి కోసం ఉరికొయ్యను ముద్దాడిన ఆదివాసీ విప్లవ వీరుడు మార్సుకోల రంజీ గోండు 166వ వర్ధంతి వేడుకలను గురువారం దండేపల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండల పరిధిలోని తానిమడుగు గ్రామ పంచాయతీ కుందేళ్ల పహాడ్ గ్రామంలో రంజీ గోండు చిత్రపటానికి పూలమాలలు వేసి ఆదివాసీలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా రాజ్ గోండు సేవా సమితి అధ్యక్షుడు కుమురం శంకర్ మాట్లాడుతూ.. 1860 ఏప్రిల్ 9న నిర్మల్‌లోని వెయ్యి ఉరిల మర్రి (1000 ఉడాల) వద్ద రంజీ గోండుతో పాటు వెయ్యి మంది ఆదివాసీలను నిజాం, బ్రిటిష్ పాలకులు పాశవికంగా ఉరితీశారని గుర్తు చేశారు. అడవి బిడ్డల ఆత్మగౌరవం కోసం, జల-జంగిల్-జమీన్ హక్కుల కోసం రంజీ గోండు చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. నిర్మల్ గడ్డపై జరిగిన ఆ రక్తపాతం ఆదివాసీల పోరాట పటిమకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. చరిత్ర పుటల్లో కనుమరుగవుతున్న ఇలాంటి వీరుల గాథలను వెలికితీసి, వారి త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ కుమురం అనంతుతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువకులు పాల్గొని అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నినాదాలు చేశారు.



# ఈవీఎం గోదాం వద్ద పటిష్ఠ భద్రత చర్యలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

ఓటింగ్ యంత్రాలను భద్ర పరిచిన గోదాం వద్ద పటిష్ఠమైన భద్రత చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ హరిత అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓటింగ్ యంత్రాలను భద్రపరిచిన గోదాంను నెలవారి తనిఖీలో భాగంగా గురువారం కలెక్టర్ సందర్శించారు. గేటుకు సీల్‌తో వేసిన తాళం, సీసీ కెమెరాలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం గోదాం వద్ద సీసీ కెమెరాల పర్యవేక్షణతో పాటు పటిష్ఠమైన బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు జమీల్, శ్యాంలాల్, ముసాఫీర్ హుస్సేన్‌లు ఉన్నారు. అనంతరం కలెక్టరేట్ భవన సముదాయం ఆవరణలో గల ఉద్యానవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే సందర్శకులకు ఆహ్లాద కరమైన వాతావరణం అందేలా నీడ నిచ్చే చెట్లు, అవసరమైన పూల మొక్కలను పెంచాలన్నారు. పిచ్చి మొక్కలను తొలగించి వాటి స్థానంలో నీడనిచ్చే చెట్లు, పండ్ల మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. భారీ వర్షాల వల్ల గుంతలు పడ్డ చోట మొరం వేసి చదును చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

**విద్యుత్ సౌకర్యం కల్పిస్తాం..**

వెదురుతో తయారు చేసి కళ్యాకృతుల కేంద్రానికి విద్యుత్ సౌకర్యం కల్పించి కళాకృతులను తయారు చేసే వారికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కె హరిత అన్నారు. మండలంలోని సాలెగూడలోని సీఎస్ఆర్ నిధులతో ఆర్ఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెదురుతో తయారు చేసే కళాకృతుల వర్క్‌షాప్‌ను గురువారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్క్ షాప్‌కు విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు కళాకృతులను తయారు చేసే వారికి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వెదురు కలపను



మన జిల్లాలోని ప్రభుత్వ భూములు, అటవీ భూముల్లో సాగుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.. ఈ సందర్భంగా శిక్షన పొందిన వారికి స్టై ఫండ్, కిట్స్, ట్రైనింగ్ సర్టిఫికేట్లు ఇవ్వలేదని కలెక్టర్ దృష్టికి తీసుకు రాగా చర్యలు తీసుకుంటమాన్నారు. కార్యక్రమంలో మేదరి సంఘం నాయకులు శ్రీనివాస్, మహేందర్, నర్సయ్య, రాజేష్ ఉన్నారు.



### భద్రత భావాన్ని పెంపొందించేందుకే

# కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

### జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు

**కోటపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

ప్రజలలో భద్రత భావాన్ని పెంపొందించడం, నేర స్థుల కదలికలపై నిఘా ఉంచేందుకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు జైపూ ర్ ఏసీపీ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండలంలోని దేవులవాడ గ్రామంలో కమ్యూ నిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో 2 వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేయడంతో పాటు 70 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని ఏడుగురిపై కేసులు నమోదు చేశారు. సరైన పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను, ఐదు ఆటోలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రజలతో మాట్లాడుతూ చట్టవ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. అరైవ్ అలైవ్‌లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒ క్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూ చించారు. మద్యం సేవించి వాహనం నడప డం, అతి వేగం వంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల కుటుంబాలు వీధిన పడతాయని, హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠినంగా వ్యవహరిసామని, ఏదైనా ఆపద కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కోరారు. చెన్నూరు టౌన్ సీఐ బన్సీలాల్, రూర ల్ సీఐ కృష్ణ, ఎస్ఐలు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ సెక్రెటరీ రవీందర్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లిలో రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానానీ. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజన్ సెక్రెటరీ రవీందర్ అన్నారు. గురువారం రైల్వే మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్మికుల సమస్యలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, సికింద్రాబాద్ డివిజనల్ మేనేజర్‌ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. బెల్లంపల్లి రైల్వే కాలనీలో రైల్వే కార్మికుల క్వార్టర్స్‌ను పూర్తిస్థాయిలో మరమత్తులు చేయాలన్నారు. మంచిర్యాల పాయింట్స్ మెన్లకు ఎనిమిది




గంటల పని విధానం. అమలు చేయాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి బ్రాంచ్‌లో ఉన్న అన్ని సమస్యల గురించి చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశం లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్యూనియన్ జోనల్ వర్కింగ్ కమిటీ మెంబర్ నవనీత్, బెల్లంపల్లి బ్రాంచ్ ట్రెజరర్ షాకింగ్ మీనా పాల్గొన్నారు.

# పశువుల దాహార్థిని తీర్చేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు



**భీంపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

తాంసి మండలం కప్పర్ల గ్రామపంచాయతీలో వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు రెండు నీటి తొట్టెలు నిర్మించినట్టు సర్పంచ్ గంద్రత్ అరుణ్ పేర్కొన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా నూతన పశువుల తొట్టెను ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి నరేష్‌తో కలిసి కార్మికులను సన్మానించారు. పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. గ్రామ అభివృద్ధి పనులను వివరిస్తూ, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా బండ్లలో పెట్టాలని గ్రామస్తులకు సూచించారు. "జన్మదిన సందర్భంగా కార్మికుల సన్మానం చేయడం సంతోషంగా ఉంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కౌడల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



### జాన్సన్ నాయక్‌ను

# సన్మానించిన కేటీఆర్

**ఖానాపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య ఝాన్సన్ నాయక్ ను ఆ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్మానించారు. గురువారం రాష్ట్ర రాజధానిలో కార్యక్రమం జరిగింది. ఇటీవల ఖానాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల్లో జాన్సన్ నాయక్ చూపిన పోరాటపటిమ, ప్రజాస్వామ్య పరిరక్షణ తీరును ప్రశంసిస్తూ పార్టీ కోసం తను, తన శ్రేణులను సమయత్తం చేస్తున్న తీరును ఆయన ప్రశంసించారు. ఈ పోరాటపటిమను ఇలాగే కొనసాగించాలని కేటీఆర్ కోరారు.


# నిర్మల్‌లో ఆధునిక వైద్య చికిత్సలు

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్ యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రతి గురువారం ఉమ్మడి జిల్లా వాసులకు నిర్మల్‌లో అన్ని రకాల వైద్య చికిత్సలు నిర్మల్ లో అందుబాటులో ఉన్నాయని ఆర్థోపెటిక్ జనరల్ సర్జన్ వైద్యులు డాక్టర్ జయ కృష్ణారెడ్డి తెలిపారు. అత్యవసర ప్రమాదాల్లో గాయపడిన ట్వంటీ పరీక్షలు మోకాల పరీక్షలు మోకాలు రిప్లేస్మెంట్, ట్రా మకీర్, పాలిట్రామ, నడుము కండరాల నొప్పులకు సంబంధించిన అన్ని రకాల ఆధునిక టెక్నాలజీ సర్జరీ నిర్మల్ లో అందుబాటులో ఉంటుందన్నారు. నిర్మల్ పట్టణంలోని దేవేందర్ హాస్పిటల్లో, సూర్య హాస్పిటల్ ఈ సేవలు అందుబాటులో ఉంటాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు, తక్కువ ప్యాకేజీకి ఈ వైద్యం అందిస్తున్నట్టు వివరించారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు హైదరాబాద్ యశోద ఆర్థోపెడిక్ విభాగం ఈ ప్రాంతంలో ఇటువంటి సేవలు అందిస్తున్నామని ప్రజలు అధ్యయనం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.




# ఇక ఒక్క క్లిక్‌తో ఇంటికే ఇసుక




**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం):**

జిల్లాలో ఇసుక సరఫరాను మరింత సులభతరం చేస్తూ, పారదర్శకతకు పెద్దపీట వేసే దిశగా జిల్లా యంత్రాంగం కీలక అడుగు వేసింది. గురువారం కలెక్టరేట్‌లో 'మన ఇసుక వాహనం' మొబైల్ యాప్‌కు సంబంధించిన రేట్ చార్ట్‌ను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు తమ భవన నిర్మాణ అవసరాల కోసం ఇసుకను పొందే క్రమంలో ఎటువంటి ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈ యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. దీని ద్వారా ఇసుక ధరల్లో స్పష్టత ఉంటుందని, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రజలు నేరుగా బుక్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట పడటమే కాకుండా, సామాన్యులకు నిర్ణీత ధరకే ఇసుక చేరువవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏడి మైన్స్ హరి ప్రసాద్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలి





రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

**మంచిర్యాల, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు అరైవ్- అలైవ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ శివధర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, రవాణా, విద్య వైద్య, రహదారులు భవనాల శాఖల అధికారులతో అరైవ్ - అలైవ్ కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రహదారి భద్రతపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఆయా జిల్లా అధికారుల అధ్యక్షతన కార్యచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. ఈ నెల 13వ తేదీన గ్రామ స్థాయిలో రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు గ్రామ రహదారి భద్రత కమిటీలు ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలకు సర్పంచ్ చైర్మన్‌గా, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది, యువత సభ్యులుగా వ్యవహరిస్తారని, గ్రామాల్లో రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. బోర్‌వెల్స్ మూసివేత, రహదారుల పక్కన పొదల తొలగింపు, బ్లైండ్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, గ్రామస్థాయిలో రహదారి భద్రత ప్రచారం కోసం వాట్సాప్ గ్రూపుల ఏర్పాటు చర్యలు చేపట్టాలని తెలిపారు. 14వ తేదీన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రహదారి భద్రతపై ప్రజా ప్రతినిధుల సమన్వయంతో ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని, మండల స్థాయిలో ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి, జీబ్రా క్రాసింగ్స్ పునరుద్ధరణ చేపట్టాలని తెలిపారు. 15వ తేదీన జిల్లా వ్యాప్తంగా పిల్లలకు మైనర్ డ్రైవింగ్, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, పాఠశాలల వద్ద రహదారి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులకు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పిస్తూ బస్సులు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతపై సూచనలు చేయాలని తెలిపారు. 16వ తేదీన సోషల్ మీడియా ద్వారా రహదారి భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, డ్రైవర్లలో చూపు సమస్యలు ఉన్న వారిని గుర్తించడం, వాహన భీమా, రిజిస్ట్రేషన్ పత్రాల తనిఖీ, భారీ లోడ్ వాహనాల పర్యవేక్షణ, వాహనాలకు రియర్ వ్యూ మిర్రర్లు తప్పనిసరి చేయడం, డ్రైవర్లకు యూనిఫారం పాటించడంపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. 17వ తేదీన "గోల్డెన్ అవర్ రెస్పాన్స్ ట్రైనింగ్" కార్యక్రమం నిర్వహించాలని, వాలంటీర్లు, ప్రజలకు రహదారి ప్రమాదాల సమయంలో తక్షణ స్పందన, ప్రమాదంలో గాయపడిన వారిని సమయానికి రక్షించే అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18న "జీరో ఎన్ఫోర్స్‌మెంట్ డే"గా పాటించాలని, రహదారి భద్రతా నిబంధనలు ఉల్లంఘించిన వారికి కౌన్సెలింగ్ ఇవ్వాలని, పాఠశాల బస్సుల తనిఖీలు నిర్వహించాలని, పాఠశాల పరిసరాల్లో భద్రతా చర్యలు మెరుగుపరచడం, జిల్లా వ్యాప్తంగా స్పీడ్ లిమిట్స్ అమలు చేయడం, అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా అధికారులు ఈ కార్యాచరణ ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేసి, ప్రజల ప్రాణ రక్షణకు కట్టుబడి పని చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ప్రభుత్వం చేపట్టిన అరైవ్- అలైవ్ కార్యక్రమాన్ని కార్యచరణ ప్రకారం అధికారుల సమన్వయంతో పకడ్బందీగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డిసిపి ఎ.భాస్కర్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఫారెస్టు రేంజ్ అధికారి, జూనియర్ అసిస్టెంట్



**రూ.15 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్**
**రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన అధికారులు**
**బోథ్ మండలంలో ఘటన**

**బోథ్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో అవినీతి మరోసారి బహిర్గతమైంది. బోథ్ రేంజ్ కార్యాలయంలో గురువారం ఏసీబీ అధికారులు నిర్వహించిన ట్రాప్‌లో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్‌లు లంచం తీసుకుంటుండగా పట్టుబడటం కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా బోథ్ అటవీశాఖ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ట్రాప్ నిర్వహించి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.ప్రణయ్, జూనియర్ అసిస్టెంట్ ఎస్.పరశురామ్‌లను అరెస్ట్ చేశారు. ఫిర్యాదుదారుడు హరిత హారం ప్రాజెక్ట్ కింద సరఫరా చేసిన నీటి బిల్లులకు సంబంధించిన రూ.5.09 లక్షల చెక్కు క్లియర్ చేయించేందుకు అటవీశాఖ ఉద్యోగులు రూ.40 వేలు లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. రూ.15 వేలు లంచం జూనియర్ అసిస్టెంట్ ద్వారా స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. స్వీకరించిన లంచం సొమ్మును అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ మధు తెలిపారు. ఇద్దరు అధికారులు తమ అధికారిక పదవిని దుర్వినియోగం చేసి అక్రమ లాభం పొందడానికి ప్రయత్నించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు. వారిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా.. కేసు దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఎవరైనా లంచం అడిగితే ఏసీబీని సంప్రదించాలని డీఎస్పీ సూచించారు.




# గంజాయి గస్తీపై పోలీసుల అవగాహన

**కుభీర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలో మాదకద్రవ్యాల నిర్మూలన అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'గంజాయి గస్తీ' కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని ఫార్డి బి గ్రామంలో కుబీర్ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు అవగాహన చెపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామమలో ఉన్న ప్రతి ఒక్క యువత తమ భవిష్యత్తును చిన్నాభిన్నం చేస్తున్న గంజాయి, మరియు నిషేధిత మత్తు పదార్థాల విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. గ్రామాల్లో హోటల్,పాన్ షాపుల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా గంజాయి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారి షాపుల లైసెన్స్‌లను రద్దు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా తప్పనిసరిగా ఉంచాలని, ఎక్కడైనా గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ ప్రవీణ్ కుమార్ విజయ్ నరేందర్ అంజాద్ ఖాన్ వార్డ్ సభ్యులు, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# కేటీఆర్‌ను కలిసిన జాన్సన్ నాయక్

**జన్నారం, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పిన మాజీ మంత్రి జీవన్ రెడ్డిని గురువారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించిన బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్య జాన్సన్ నాయక్ గురువారం కేటీ రామారావు జీవన్ రెడ్డి ని కలవడంతో జీవన్ రెడ్డి ఏపార్టీలోకి వెళతాడనే అనుమానాలకు తెరపడినట్లయింది త్వరలోనే బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు జీవన్ రెడ్డి తెలిపారు.

# నాణ్యమైన బోధన, భోజనం అందించాలి



**వాంకిడి, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందించాలని కలెక్టర్ హరిత అన్నారు. గురువారం వాంకిడి మండలం బెండారా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన వంటశాల, మూత్రశాలలు, తరగతి గదులు పరిశీలించి, విద్యార్థులు రాస్తున్న వార్షిక పరీక్షల తీరును గమనించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కూడా సూచించారు. అలాగే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) భద్రపరిచిన గోదాం వద్ద పటిష్ట భద్రత చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరిత తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను నెలవారీ తనిఖీలలో భాగంగా కలెక్టర్ సందర్శించారు. గేటుకు సీలుతో వేసిన తాళాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని ఉద్యానవనాన్ని పరిశీలించి, సందర్శకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు నీడనిచ్చే చెట్లు, పూల మొక్కలను పెంచాలని అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన గుంతలను మొరం వేసి చదును చేయాలని సూచించారు. అలాగే ఆసిఫాబాద్ మండలం సాలేగుడాలో ఏర్పాటు చేసిన వెదురు కళాకృతుల వర్క్‌షాప్‌కు విద్యుత్ సౌకర్యం కల్పించి కళాకారులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరిత తెలిపారు. గురువారం సి.ఎస్.ఆర్ నిధులతో ఆర్ఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వెదురు కళాకృతుల వర్క్‌షాప్‌ను కలెక్టర్ సందర్శించారు. గతంలో శిక్షణ పొందిన వారికి స్టైఫండ్, కిట్లు, శిక్షణ సర్టిఫికెట్లు అందలేదని తెలియజేయగా వాటిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మెదర సంఘం ప్రధాన కార్యదర్శి రాపాల శ్రీనివాస్, కళాకారులు మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అరుపులు, కేకలు సినిమాని హిట్ చేయవు!



తెలుగు సినిమా పరిశ్రమలో మినిమమ్ గ్యారెంటీ హీరోగా పేరు తెచ్చుకున్న వారిలో అడవి శేష్ ఒకరు. ఈయన హీరోగా నటించిన దాదాపు అన్ని చిత్రాలతో విజయాలను అందుకున్నాడు. తాజాగా ఈ నటుడు డెకాయిట్ చిత్రంలో హీరోగా నటించాడు. ఈ మూవీ రేపు విడుదల కానుంది. దాంతో పెద్ద ఎత్తున ఈ నటుడు ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. ఆ ప్రమోషన్లలో భాగంగా ఈయనకు ఓ కాలేజీ ఈవెంట్‌లో ఎదురైన ఒక సంఘటన గురించి చెప్పుకొచ్చాడు. శేష్ మాట్లాడుతూ... కొన్ని సంవత్సరాల క్రితం ఓ కాలేజీ ఈవెంట్‌కు మరో ఇద్దరు హీరోలతో కలిసి నేను వెళ్లాను. ఆ సమయంలో నాతో పాటు ఉన్న మరో ఇద్దరు హీరోల పేర్లు చెప్పినప్పుడు అక్కడున్న జనాలు పెద్ద ఎత్తున అరుస్తూ, గోల చేస్తూ, విజిల్స్ వేస్తున్నారు.ఆ ఇద్దరితో పోలిస్తే నాకు జనాల నుండి స్పందన చాలా తక్కువగా వచ్చింది. ఆ తర్వాత కొంతకాలానికే ఆ హీరోలు నటించిన సినిమాలు విడుదలయ్యాయి. అయితే వారి చిత్రాలకు పెద్దగా కలెక్షన్లు రాలేదు. అదే సమయంలో నా సినిమాకు అద్భుతమైన ఓపెనింగ్స్ వచ్చాయి. ఒక సినిమా హిట్ కావాలి అంటే ఆ హీరోకు ఉన్న క్రేజ్ కంటే అందులో ఉన్న కంటెంట్ చాలా ముఖ్యం. విజిల్స్, అరుపులు, కేకలు ఇవన్నీ సినిమా హిట్ కావడానికి, టికెట్లు తెగడానికి పెద్దగా సహాయపడవు. సినిమాలో మంచి కంటెంట్ ఉన్నట్లయితేనే ఆ చిత్రాలను ప్రేక్షకులు అద్భుతంగా ఆదరిస్తారని ఈ యువ నటుడు తాజాగా చెప్పుకొచ్చాడు.







## 'పెద్ది' రేసులోకి మరో నాయిక?

రామ్‌చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమాలోని ప్రత్యేకగీతాన్ని త్వరలోనే తెరకెక్కించ నున్నారు. అందుకు సంబంధించిన సన్నాహాలు ఊపందుకున్నాయి. ఆ గీతంలో రామ్‌చరణ్‌తో కలిసి ఆడిపాడే కథానాయికని ఎంపిక చేయడంపై చిత్రబృందం దృష్టిపెట్టింది. ఇప్పటికే పలువురు కథానాయికల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. తాజాగా... తెలుగమ్మాయి మానస వారణాసి కూడా ఈ రేసులోకి వచ్చింది. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాతో ఆకట్టుకున్నారు మానస వారణాసి. చిత్రబృందం పరిశీలనలో ఆమె పేరు ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌చరణ్ కథానాయకుడిగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ కథానాయిక. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సమర్పిస్తున్నాయి. తుదిదశ చిత్రీకరణలో ఉన్న ఈ సినిమా విడుదల తేదీపైన త్వరలోనే స్పష్టత రానుంది.

## కోలీవుడ్‌లోకి భాగ్యశ్రీ ఎంట్రీ!

యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సే తమిళ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధం అయిందంటూ గత కొద్ది రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇండస్ట్రీ ఎంట్రీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు ఈ అమ్మడుకు సరైన హిట్ రాకపోవడంతో.. కోలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అడుగులు వేస్తుందని వార్తలు వచ్చాయి. తమిళ స్టార్ హీరో శివకార్తికేయన్, దర్శకుడు శివకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న చిత్రం 'సెయాన్'. గ్రామీణ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ మూవీని కమల్ హాసన్ తన బ్యానర్‌పై నిర్మిస్తుండటంతో ప్రేక్షకుల్లో హై ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. అయితే.. ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటించనున్నట్లు నెట్టింట ప్రచారం జరిగింది. దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానప్పటికీ.. ఇది భాగ్యశ్రీకి మంచి ఆఫర్ అని అభిప్రాయం వ్యక్తం చేశారు అభిమానులు. అయితే.. ఈ వార్తలపై ఇన్‌డైరెక్ట్ హింట్ ఇచ్చేసింది ఈ యంగ్ హీరోయిన్. ఈ మేరకు తాజాగా తన ఇన్‌స్టావేదికగా ఓ స్టోరీ పోస్ట్ చేసింది. అందులో.. శివకార్తీకేయన్ 'అమరన్' సాంగ్ పెట్టుకుని 'వనక్కం చెన్నై' అనే క్యాప్షన్ జత చేసింది. దీంతో శివకార్తికేయన్ సినిమాలో భాగ్యశ్రీ భాగం అయినట్లు ఇన్‌డైరెక్ట్‌గా చెప్పేసిందంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్.




# రాంజీ గోండు స్ఫూర్తితో ముందుకు వెళ్దాం

**మాజీ ఎంపీ సోయం బాబురావు**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

నిజాం నిరంకుశ పాలనపై ఆదివాసుల హక్కు ల కోసం పోరాడిన రాంజీ గోండు స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం అని మాజీ ఎం పీ, తుడుం దెబ్బ రాష్ట్ర నాయకులు సోయం బాబురావు అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా కేంద్రంలో ఆదివాసీల సంఘం ఆధ్వర్యం లో రాంజీ గోడు వర్ధంతి వేడుకలు పాల్గొన్నారు. వెయ్యి ఊడలమర్రి స్థూపం వద్ద, చైన్ గేట్ వద్ద రాంజీ ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు శంభు తదితరులు పాల్గొన్నారు. అలాగే రాం జీ గోండు వర్ధంతిని వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రాంజీ గౌడ్ వివరాలకు పూలమాలవేసి పార్టీ నేతలు నివాళులర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, పార్టీ నాయకులు రావుల రామనాథ్. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎంబడి రాజేశ్వర్, సిఐటియూ నాయకులు, ఆదివాసి గిరిజనులు నివాళి అర్పించారు.

**పోరాటాల వీరుడు రాంజీ గోండ్ : ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు**

ఆదివాసీల హక్కులకై పోరాడిన వీరుడు రాంజీ గోండ్ అని, ఆయన పోరాటాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ మండలంలోని రాంజీ గొండ్ నగర్‌లో గురువారం నిర్వహించిన రాంజీ గొండ్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోండు వీరుడి చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ తాను డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అప్పటి నుండి ప్రతి ఉపన్యాసంలో ఉద్యమకారుడు రాంజీ గొండ్ ని ఉదాహరణ గా చెపుతున్ననానీ, నాయకుడు అవ్వాలనుకు నే వారు ఉద్యమాలు చేసిన ఎందరో పోరాటా వీరులను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో పోరాడాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి సామాజిక వర్గంలోని ఉద్యమకారుల జయంతి, వర్ధంతిలను ఘనంగా నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. రాంజీగొండ్‌నగర్ సమస్యలు పరిష్కరిస్తానని, పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి అధికారులను ఆదేశిస్తా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.ఓ ఆత్రం భాస్కర్, ఆదివాసీ నాయకులు ఆత్రం భుజంగరావు, మెస్రం మనోహర్, మర్సకోల తిరుపతి, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాంజీ గోండ్ పోరాటం స్ఫూర్తి దాయకం: జోగు రామన్న**

బ్రిటిష్ పాలకులను ఎదురించడంతో పాటు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన ఆదివాసీ పోరు బిడ్డ రాంజీ గోండ్ 166వ వర్ధంతి కార్యక్రమాన్ని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం స్థానిక బస్టాండ్ ఎదుట ఏర్పాటు చేసిన వర్ధంతి కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, మున్సిపల్ ఛైర్ పర్సన్ బండారి అనూష సతీష్, మాజీ ఎంపీ, రాజ్ గోండు సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపురావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా పూజలు చేసి, జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోరా ట యోధుడి విగ్రహాని ఆదివాసీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు మాజీ మంత్రి రామన్న మాట్లాడుతూ.. మహనీయుల జయంతి, వర్ధంతి సందర్భంలోనే కాకుండా ఎప్పుడు వారిని స్మరించుకోవాలన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లా అంటే అడువుల జిల్లానే కాకుండా ఆదివాసుల జిల్లా అని పేర్కొన్నారు. దేశ స్వతంత్ర్య సమరంలో రాంజీ గోండ్ పాత్ర కీలకమన్నారు. స్వతంత్ర్య ఉద్యమంతో పాటు ఆదివాసుల హక్కుల కోసం పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్ ఆత్రం వేంకటేష్, నాయకులు అజయ్, మెట్టు ప్రహ్లాద్, రాజు, ఆదివాసీ నాయకులు మడావి రాజు, సిడం రాంకిషన్, కుర్సుంగ తనాజీ, గేడం మాదవ్ పాల్గొన్నారు.

**చరిత్ర మరువని వీరుడు రాంజీ..**

జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడు రాంజీ గోండు 166వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి జాదవ్ మాట్లాడుతూ రాంజీ గోండు చరిత్రను నేటి తరానికి తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టికానంద్, దుర్గం రాజ్కుమార్, దుర్గం నిఖిల్, కేవీపీఎస్ నాయకులు దుర్గం పవన్కుమార్, సీఐటీయూ నాయకులు కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు ఆర్టిజన్ ఉద్యోగుల ధర్నా

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలో తెలంగాణ విద్యుత్తు ఆర్టిజన్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్తు ఆర్టిజన్, అన్ మ్యాన్డ్ పీస్ రేట్ కార్మికులు ధర్నా చేపట్టారు. కార్మికులకు కన్వర్షన్ అందజేసి ఏపీ ఎస్పీబి రూల్స్ ను వర్తింపజేయాలని, అన్ మ్యాండ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి జీవో నంబర్ 11 ప్రకారం వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన కార్మి కులకు వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని, అన్‌మ్యాన్ కార్మి కులను ఆర్టిజన్లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జీవో11 ప్రకారం పీస్ రేట్, స్పాట్ బిల్లింగ్ కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయాలన్నారు. కార్మికుల న్యాయ మైన కోర్కెలు తీర్చేవరకు ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.




# బిర్యానీ మాటున బీమారి..!

- హోటళ్లు, రెస్టారెంట్లలో కుళ్లిన భోజనంపై ఘుమఘుమలాడే రసాయనాలు
- నిబంధనలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు
- రోజుల పాటు ఫ్రిజ్లో మాంసం నిల్వలు
- వినియోగించిన నూనె మళ్లీ మళ్లీ వాడకం
- అనారోగ్యం బారిన పడుతున్న జనం
- ఆదిలాబాద్ జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులతో బయటపడ్డ బాగోతం..

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

సరదాగా, వీకెండ్లో కుటుంబీకులు, స్నేహితులతో బిర్యానీ తిందామని రెస్టారెంట్, హెూటల్కు వెళ్లామనుకునే వారు ఒక్క క్షణం ఆలోచించండి. పైన పటారం.. లోన లోటారం అన్న చందంగా మారింది జిల్లాలోని పలు హెూటళ్లు, స్వీట్ షాపుల పరిస్థితి. ఇందుకు అధికారులు తాజా తనిఖీల్లో బయటపడిన కల్తీకారక ఆహారప దార్థాలే నిదర్శనం, మిరిమిట్లు గొలిపే విద్యుత్ కాంతులు, అదాలతో అలంకరణ, గార్డెన్, రెస్టారెంట్‌కు వెళితే ఆకర్షించేలా వెయిటర్ డ్రెస్ కోడ్ చూసి చాలా బాగుందనుకునే వారికి అక్కడి కిచెనన్ను చూస్తే విస్తుపోవాల్సిందే. ధనార్జనే ధ్యే యంగా నిర్వాహకులు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరిం చాల్సిన ఫుడ్సేఫ్టీ అధికారులు నామ్కే వాస్తే జరిమా నాకే పరిమితమవుతూ 'మామూలు'గా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నా యి. బతకటానికి తిండి తింటాం మనం. కానీ, తింటే బతకలేమని తెలుస్తోంది నేడు. ఇందుగలదు.. అందు లేదన్న సందేహం వలదు.. అన్న చందంగా నేడు ఆహార పదార్థాల్లో కల్తీ, నకిలీలతో ప్రజారోగ్యం దెబ్బతింటోంది. బ్రాండెడ్‌లను పోలిన విధంగా నకిలీలను తయారు చేస్తున్నారు. కల్తీ వస్తువులతో చేసిన ఆహా రాన్ని అంటగడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జిల్లా కేంద్రంలో ఇటీవల ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ అధికారుల తనిఖీల్లో విస్తు పోయే కల్తీకారక ఆహార ఉత్పత్తులు, కాలం చెల్లిన మసాలాలు, కిచెన్ షెడ్‌లో అపరిశుభ్రత బయటపడింది. అయితే హెూటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపుల్లో ఇలాంటి పరిస్థితి నిత్యకృత్యమే అయినప్పటికీ తనిఖీలు చేస్తే తప్పా బయట పడటం లేదు. ఈ విషయాలు తెలియని వినియోగదారులు అక్కడికి వెళ్లి కల్తీ ఆహారంతిని ఆస్పత్రుల పాలవు తున్నారు. జిల్లా కేంద్రమే కాకుండా జిల్లాలోని దాదాపు అన్ని హెూటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్ఫుడ్ సెంటర్లలోనూ ఇదే పరిస్థితి. కిచెన్‌లోకి వెళితే.. ముక్కు మూసు కోవాల్సిందే జిల్లాలోని పలు హెూటళ్లు, రెస్టారెంట్లకు సంబంధించి కిచెన్లలోనికి వెళితే దుర్గంధం కారణంగా జిల్లా కేంద్రంలో అధికారులు గుర్తించిన కుళ్లిన మాంసం, ఆహార పదార్థాలు ము క్కు మూసుకోవాల్సిందే. ఫ్రిజ్లో నిల్వ ఉండే మాంసం, ఇతర కుళ్లిన పదార్థాలను చూస్తే ఇంకో సారి హెూటల్కు వెళ్లాలనే ఆలోచన కూడా రాదు. కుళ్లిపోయిన అల్లంవెల్లుల్లి, వారానికోసారి తయారు చేసే మాసాలా క్రీతో పాటు తదితర నాసిరకం పేస్టులను వినియోగిస్తున్నారు. వాటి నుంచి దుర్గంధం రాకుండా కెమికల్స్ చల్లుతున్నారు. జిల్లా కేంద్రంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్సేఫ్టీ అధికారులు పలు హెూటళ్లను తనిఖీ చేయగా పలు విషయాలు బయ టపడ్డాయి. చాలా హెూటళ్లలో బిర్యానీ చేసిన తర్వాత మిగిలిపోతే అందులోని ముక్కలను తీసి మరుసటి రోజు వేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వాసన రాకుండా, ఘుమఘుమలాడేలా అందులో టెస్టింగ్ పౌడర్, ఇతర రసాయనాలను కలుపుతున్నారు. ఇలాంటి భోజనం చేసే వారు క్యాన్సర్ బారిన పడే ప్రమాదం లేకపోలేదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మిఠాయిల తయారీలో వాడిన నూనెనే వాడటం, రుచి కోసం కెమికల్స్ వేయడం, కల్తీ పాలు, నెయ్యి, ఇతర పదార్థాలను కలుపుతూ ప్రజల ప్రాణాలతో చెల గాటమాడుతున్నారు. ఈ కల్తీ విషయం జిల్లాలో ఫుడ్సేఫ్టీ అధికారులు జరిపిన తాజాబయట పడింది.

**చుట్టపుచూపుగా తనిఖీలు..**

అయితే ఫుడ్సేఫ్టీ అధికారులు ఏడాదికోసారి చుట్టపుచూపుగా తనిఖీలు చేసి మమా అనిపిస్తున్నారనే విమర్శలూ లేకపోలేదు. రెండు, మూడు హోటళ్లు, స్వీట్ షాపులను తనిఖీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. అధికారులు 'మామూలు' గా వ్యవహరిస్తూ కఠిన చర్యలకు వెనుకాడుతుండడంతో నిర్వాహకులు జంకడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా నిత్యం కల్తీ ఆహారం ఘట నలు చోటు చేసుకోవడంతో వారం రోజుల క్రితం ఆదిలాబాద్‌లో జిల్లాలోని పలు హోటళ్లు, రెస్టారెంట్‌లతో స్వీట్ దుకాణాలపై ప్రత్యేక బృందం దాడులు నిర్వహించింది.. ఈ దాడుల్లో భారీ ఎత్తున నాసిరకం వస్తువులతో పాటు కుళ్లిన మాంసం, కాలం చెల్లిన పదార్థాలు లభ్యమయ్యాయి.. అంతే కాకుండా మోతాదుకు మించి వంటకాల్లో రసాయ నాలు వాడుతుండడం ఆశ్చర్యానికి గురి చేసింది. దీంతో అధికారులు హోటళ్ల నిర్వాహకులు జరిమానా విధించారు.




### పోలీసు అవతారమెత్తిన

# సైబర్ కిలాడీలు

**చికెన్ సెంటర్ నిర్వాహకుడికి రూ. 50 వేల టోకరా**
**ఏఎస్ఐగా పరిచయం చేసుకుని నమ్మించిన దుండగుడు**
**కానిస్టేబుల్ కూతురికి యాక్సిడెంట్ అయ్యిందంటూ మాయమాటలు**
**స్టేషన్‌కు వెళ్లి ఆరా తీయగా అసలు విషయం వెలుగులోకి**
**లబోదిబోమంటున్న బాధితుడు.**

**బెజ్జూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలో ఏఎస్ఐ పేరుతో ఘరానా మోసం చేశారు.. సైబర్ నేరగాళ్లు పోలీసులు అవతారం ఎత్తి ఓ యువకుడి నుంచి 50 వేలు దోచుకున్నారు. బాధితుడి కథనం ప్రకారం, బెజ్జూరు మండలంలోని ఎలుక పల్లి బి గ్రామానికి చెందిన ఎండి జావిద్ హుస్సేన్ బెజ్జూరులో చికెన్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. గురువారం తాను బెజ్జూరు పోలీస్టేషన్లో ఏఎస్ఐగా పనిచేస్తున్నానని, తన పేరు ఆనంద రెడ్డిగా పరిచయం చేసుకొని, అత్యవసరంగా తోటి కానిస్టేబుల్ కూతురు కు యాక్సిడెంట్ కావటంతో, ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని తన వద్ద రూ.50,000 నగదు ఉందని, ఫోన్ పే చేయమని చెప్పడంతో 50,000 ఖాతాకు ట్రాన్స్ఫర్ చేసినట్లు బాధితుడు తెలిపారు. నగదు కోసం పోలీస్ స్టేషన్కు వెళ్లి ఆరా తీయగా ఇక్కడ అలాంటి పేరుతో ఏఎస్ఐ ఎవరూ లేరని చెప్పడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# పాత టెండర్ల రద్దుపై బీజేపీ ఆందోళన

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణ అభివృద్ధికి మంజూరైన రూ. 15 కోట్లకు సంబంధించి పాత టెండర్లను రద్దు చేయడాన్ని నిరసిస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి కృషి ఫలితంగానే నిర్మల్ పట్టణాన్ని అమృత్ పథకంలో చేర్చారని, ఆ మేరకే కేంద్రం ద్వారా మొదటగా 62.50 కోట్లతో పట్టణంలో త్రాగు నీటి సౌకర్యానికి మంజూరైనట్లు తెలిపారు. ప్లాంట్ల ఏర్పాటుకు కేంద్రం ద్వారా 42 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధికి అత్యవరంగా 50 కోట్లు అవసరమని ఎమ్మెల్యే మంజూరు చేస్తే కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని ఆరోపించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, మెడిసెమ్మ రాజు, పట్టణ బీజేపీ కౌన్సిలర్లు సాదం అరవింద్‌తో పాటు మాజీ కౌన్సిలర్లు, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఉపాధి హామీ పనులను పరిశీలించిన అధికారులు

**బెజ్జూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని మార్తిడి గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఏపీవో రాజన్న పరిశీలించారు. సందర్శించి కూలీలకు సూచనలు వారి హాజరు గురించి దగ్గర ఉండి పరిశీలించారు. అర్హులైన కూలీలందరికీ ఉపాధి హామీ పనులు కల్పిస్తామని తెలిపారు. కూలీలకు త్రాగునీరు, వసతులు కల్పించాలని తెలిపారు.వారి వెంట కార్యదర్శి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రాంజీ గోండు వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని దక్షిణ భారతదేశంలో రగిలించిన మహావీరుడు రాంజీ గోండు వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పగడాకుల బాలస్వామి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని వెయ్యి ఉరుల మర్రి స్థూపం వద్ద రాంజీ గోండు చిత్రపటానికి ఆయన నివాళులర్పించారు. రాంజీ గోండు వంటి మహావీరుల త్యాగాల చరిత్రను పాఠ్యాంశాల్లోనూ, ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ సముచిత స్థాయిలో నిలబెట్టుకోవాలని, అప్పుడే చరిత్రకు న్యాయం జరుగుతుందని బాలస్వామి పేర్కొన్నారు.



## హిందూ ధర్మం విశిష్టతను అందరు తెలుసుకోవాలి

**నిర్మల్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ కాలనీలో ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం హిందూ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా సామజిక సమరసత తెలంగాణ ప్రాంత కన్వీనర్ అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ, హిందూ సమాజంలోని కుల వివక్షను తొలగించి, అందరినీ ఏకం చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. దేశ సమైక్యత కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.




## జన్నారంలో ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జన్నారం, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలో ఎన్ఎస్‌యుఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొని ఎన్ఎస్‌యుఐ జెండా ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఎన్ఎస్‌యుఐ కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటిది అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం హరిత రిసార్ట్స్‌లో నిర్వహించిన యువజన కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## రైతు సమస్యలపై విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌కు వినతి



**ఆదిలాబాద్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్‌లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సుంకేట అన్వేష్ రెడ్డిని గురువారం డీసీసీ అధ్యక్షుడు జాదవ్ నరేష్ కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని పలు రైతు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు సకాలంలో అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, నాయకులు మల్లెపూల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అడుగంటుతున్న జలం ఆందోళనలో రైతాంగం



**భీంపూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
ఈ ఏడాది అతివృష్టి ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఎండలు ముదురడంతో సాగునీటి వనరులు క్రమంగా అడుగంటిపోతున్నాయి. దీంతో యాసంగి పంటలపై రైతుల్లో ఆందోళన పెరుగుతోంది. ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండల సరిహద్దులోని పెన్‌గంగ ఎండిపోతుండగా, మరో రెండు వారాల్లో పశువులకు తాగునీరు, చేలకు సాగునీరు అందించడం కష్టమవుతుందని రైతులు అంటున్నారు. మండలంలోని చెరువులు, కుంటలు, వాగుల్లో నీటి నిల్వలు తగ్గిపోవడంతో పంటలకు అవసరమైన తడులు అందే పరిస్థితి కనిపించడం లేదు. సాగునీటి సమస్యలతో పాటు కొన్ని గ్రామా ల్లో తాగునీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చుతోం ది. అర్లి(టీ) బస్టాండ్ సమీప కాలనీలో స ర్పంచ్ అశోక్, పంచాయతీ సిబ్బంది ట్యాం కర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. గుం జాలలో భగీరథ నీరు అందుతున్నప్పటికీ, వే సవిలో పీవీటీజీ ఇళ్ల నిర్మాణాలకు నీటి కొరత ఎదురవుతోంది. గుట్టమీది గిరిజన పల్లెల్లో తాగునీటి పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని స్థానికులు కోరుతున్నారు. పరిస్థితి అదుపు తప్పకముందే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.



## ఫారెస్ట్ ఆఫీసర్లను అడ్డుకున్న బాదంపల్లి గ్రామస్తులు

**జన్నారం, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలం ఫారెస్ట్ ఆఫీసర్లను బాదం పెల్లి గ్రామ శివారులో గ్రామస్తులతో పాటు ట్రాక్టర్ యజమానులు అడ్డుకున్నారు. గోదావరి నుండి ఇసుకను తీయకుండా ఇబ్బందుల కలిగిస్తున్నారని, ఇసుక లేకుంటే ఇళ్ల నిర్మాణలు ఎలా జరుగుతాయని ఫారెస్ట్ ఆఫీసర్లను నిలదీశారు. ఎఫ్డిఓ శివ్, ఆసీస్ సింగ్ డిఎఫ్ఓ రామ్మోహన్ మాట్లాడుతూ.. టైగర్ జోన్ పరిధిలో ఎక్కడి నుంచి ఇసుక తీయడానికి వీలు లేదన్నారు. ఇసుక కావలసినవారు కాలేశ్వరం ఇతర రీచుల వద్దనే కొనుగోలు చేయాలని సూచించారు. ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటుతాయన్నారు. దీంతో ప్రకృతి వినాశనం అవుతుందన్నారు. గ్రామస్తులు బాదంపెల్లిలోనే ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులతో దృష్టికి తీసుకెళ్తామని అటవీ అధికారులు తెలిపారు.

## సోన్‌లో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

**సోన్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
గురువారం సోన్ మండల కేంద్రంలో కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించి, బాలల హక్కుల రక్షణకై చైల్డ్ హెల్ప్ లైన్ కు సమాచారం అందించాలని కౌన్సిలర్ సుప్రియ వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంపోలి వనజ, ఉప సర్పంచ్ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ పాల్గొన్నారు.



## పెళ్లికి గ్రామస్థుల ఆర్థిక సహాయం

**బజార్‌హత్నూర్, ఏప్రిల్ 9 (ప్రభాత సమాచారం)**
మండలంలోని భూతాయికే గ్రామంలో జరిగిన ఒక పెళ్లికి గ్రామస్తులు ఐకమత్యాన్ని చాటుతూ గురువారం రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాడవి సింధు, గ్రామ పటేల్ తొడసం వినాయక్‌రావు మాట్లాడుతూ.. గ్రామంలో జరిగే ప్రతి శుభకార్యానికి గ్రామస్తులంతా కలిసికట్టుగా సహకారం అందించడం సాంప్రదాయంగా కొనసాగుతోందని తెలిపారు.